క్రిస్టల్ నుంచి రెండు కలుపు మందులు

హైదరాబాద్ : వ్యవసాయ రసాయన ఉత్పత్తుల కంపెనీ క్రిస్టల్ క్రాప్ కొత్తగా రెండు కలుపు మందులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. వరి సాగు కోసం రైస్‌యాక్ట్, పత్తి కోసం తదుపరి తరం పురుగు మందు జివోరాను ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఇవి పురుగు మందుల అమ్మకాల్లో తమ పోర్టుపోలియోను మరింత పెంచనున్నాయని, ఇవి 45 గ్రాముల నుంచి 1 కిలో ప్యాక్‌లో లభిస్తాయని ఆ సంస్థ పేర్కొంది.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 233/2022
ఇన్
ఇ.పి. 150/2015
ఇన్
ఓ.ఎస్. 317/2014

రఘుపతి సతీష్ నాయుడు
.... పిటీషనర్/డి.హెచ్.ఆర్
వర్సెస్
1) ఆరె వెంకట నాగేంద్రప్రసాద్ మరియు ఇతరులు
.... ప్లైంటిఫ్/జె.డి.ఆర్స్
టు,
ఆర్1: ఆరె వెంకట నాగేంద్రప్రసాద్,
తండ్రి: సత్యనారాయణ
నివాసం: డోర్ నెం: 7-1-31,
మహాలక్ష్మి మ్యాన్షన్, లీలానగర్,
అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
ఆర్2: ఆరె జయ భార్గవనాథ్,
తండ్రి: సత్యనారాయణ
నివాసం: డోర్ నెం: 4/403, భాను డీలక్స్
అపార్ట్‌మెంట్, దివ్యశక్తి అపార్ట్‌మెంట్ ఎదురు,
అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు ఇ.ఎ. 233/22 ఇన్ ఇ.పి. 150/2015 ఇన్ ఓ.ఎస్. 317/14లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసిననూ, నోటీసులు ముట్టని కారణంగా, కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారాతేదీ: 17-06-2025న వాయిదా వేసినారు. కావున మీరు తేదీ: 17-06-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీ వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 26/2024
ఇన్
ఇ.పి. 150/2015
ఇన్
ఓ.ఎస్. 317/2014

రఘుపతి సతీష్ నాయుడు
.... పిటీషనర్/డి.హెచ్.ఆర్
వర్సెస్
1) ఆరె వెంకట నాగేంద్రప్రసాద్ మరియు ఇతరులు
.... ప్లైంటిఫ్/జె.డి.ఆర్స్
టు,
ఆర్1: ఆరె వెంకట నాగేంద్రప్రసాద్,
తండ్రి: సత్యనారాయణ
నివాసం: డోర్ నెం: 7-1-31,
మహాలక్ష్మి మ్యాన్షన్, లీలానగర్,
అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
ఆర్2: ఆరె జయ భార్గవనాథ్,
తండ్రి: సత్యనారాయణ
నివాసం: డోర్ నెం: 4/403, భాను డీలక్స్
అపార్ట్‌మెంట్, దివ్యశక్తి అపార్ట్‌మెంట్ ఎదురు,
అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు ఇ.ఎ. 26/24 ఇన్ ఇ.పి. 150/2015 ఇన్ ఓ.ఎస్. 317/14లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసిననూ, నోటీసులు ముట్టని కారణంగా, కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తేదీ: 17-06-2025న వాయిదా వేసినారు. కావున మీరు తేదీ: 17-06-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీ వకీలు ద్వారా హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీపరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT :: KUKATPALLY
O.S.NO. 105 OF 2025

Between:
1. Smt. Samala Hima Bindu, W/o Late Samala Prabhakar, Aged: 39 years, Occ: Business,
2. Samala Shravika, D/o Late Samala Prabhakar. Aged:16 years, Occ: Student,
3. Samala Varshith, S/o.Late. Samala Prabhakar, Aged: 11 years, Occ: Student
(All the plaintiffs are R/o. Plot.No.240, Flat. No. 102, Manichandra Apartment, Road.No.4, Jayanagar Colony. Satavahana High School, VTC, Kukatpally, PO: Kukatpally, Medchal Malkajigiri District, Telangana State, Pin:500072
... Plaintiffs
Vs
1. The Mandal Revenue Officer Tahsildar, Kukatpally, Medchal Malkajigiri District, Telangana State
2. To Whom So it may be Concerned
...Defendants
To.
TO WHOM SO IT MAY BE CONCERNED
....Defendant No-2
NOTICE TO DEFENDANT No-2

Please take notice that, the petitioners/plaintiffs filed the above case against you and MRO, Kukatpally, Medchal Malkajigiri District to Declare them as legal heirs of Late Samala Prabhakar as sole surviving legal heirs of him. If anybody having any objections or claim to declare them as legal heirs of Late Samala Prabhakar may approach the above said Hon'ble court with proper and legal documents for their objections on 17-06-2025 at 10.30 A.M on which date the above case is posted. If no objections or claims are not received on the above said date the Hon'ble court may pass orders accordingly for declaration of legal heirs' status of the petitioners. Now the case is posted to **17-06-2025** at 10.30A.M. This is for the kind information and notice to the concerned public or persons If any.

BY ORDER OF THE COURT
V.NAGESWARA RAO,
Smt. V. Mallika Devi,
Smt. T. Hemalatha.
ADVOCATES
F.No.11, Satya Apartment Sriniketan Colony, Road.No-3, Banjara Hills, Hyderabad-500 034

గుడిసెల జోలికొస్తే ఖబర్దార్..

- రెవెన్యూ, పోలీస్ అధికారుల వైఖరికి నిరసనగా జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన..
- లోపలికి వెళ్లే ప్రయత్నం
- పోలీసులు, గుడిసె వాసులకు మధ్య తోపులాట
- సిపిఎం నాయకుల అరెస్ట్, విడుదల

ధర్నా నిర్వహిస్తున్న బాధితులు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గుడిసెల జోలికి వస్తే ఖబర్దార్.. అంటూ సిపిఎం ఆధ్వర్యంలో గుడిసె వాసులు కదం తొక్కారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం పటేల్‌గూడెం గ్రామ శివారు పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదల పట్ల స్థానిక తహసీల్దార్, ఎస్‌ఐ, రెవెన్యూ, పోలీస్ అధికారుల వేధింపులకు నిరసనగా మంగళవారం జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాలుగు గంటలపాటు ఎర్రటి ఎండలో కూర్చున్నా కలెక్టర్ స్పందించకపోవడంతో.. ఆయన తీరుకు నిరసనగా కలెక్టరేట్ ప్రధాన గేట్లను తోసుకుంటూ సిపిఎం నాయకులు, గుడిసెవాసులు లోపలికి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో పోలీసులకు, గుడిసె వాసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం జరిగింది. సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి వదిలిపెట్టారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మన్సూరి ఆందోళనకారుల వద్దకు వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించారు. గుడిసె వాసుల ఆవేదన విని కలెక్టర్‌తో మాట్లాడి ఈ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. పటేల్ గూడెం గ్రామ శివారులో నాలుగేండ్ల క్రితం తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో వర్షాకాలం సమీపించడంతో ఈదురు గాలులతో చెల్లాచెదురైన గుడిసెలను సరిచేసుకుంటున్న గుడిసెవాసులను సంబంధిత తహసీల్దార్, ఎస్‌ఐ అక్కడికి వచ్చి తీవ్ర పదజాలంతో దూషించడం దారుణమన్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన అధికారులు భూ అక్రమదారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. అందుకు నిరసనగా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తుంటే జిల్లా కలెక్టర్ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టర్ ప్రజలకు సమయం ఇవ్వకుండా కుర్చీకే పరిమితమై పాలన సాగిస్తున్నారని అన్నారు. నేటి కలెక్టర్ అధికార పార్టీకి, భూ కబ్జాకోర్లకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనేకసార్లు పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చేంతవరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ, రెవెన్యూ అధికారులు, పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తహసీల్దార్, ఎస్‌ఐ, సీఐపై చర్యలు తీసుకోవాలని, గుడిసెవాసులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, జోగు ప్రకాశ్, పొత్కనూరి ఉపేందర్, లింగాల గణపురం, దేవరుప్పుల మండలాల కార్యదర్శులు బొడ్డు కర్ణాకర్, ఇంటి వెంకటరెడ్డి, నాయకులు గోసంగి శంకరయ్య, తుటి దేవదానం, పల్లెర్ల లలిత, రవి కుమార్, యాకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేతన్నకు భరోసా పథకం మార్గదర్శకాలు విడుదల

- బడ్జెట్‌లో రూ.48 కోట్లు కేటాయించిన ప్రభుత్వం : మంత్రి తుమ్మల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన చేనేత అభయహస్తంలో భాగంగా 'తెలంగాణ నేతన్నకు భరోసా' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. బడ్జెట్‌లో రూ. 48 కోట్లు కేటాయించింది. ఏడాదికి రెండు విడతలుగా నేత, దాని అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందజేయనుంది. దీంతో నాలుగు వేల మంది చేనేత కార్మికులకు లబ్ధిచేకూరనుంది. తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఒక ప్రకటన విడుదల చేశారు. నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పని చేస్తున్న నేత కార్మికులకు రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6 వేలు అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారు చేయబడిన యూనిక్ లోగోను జత చేస్తామని వివరించారు. తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను, నేత కార్మికుల వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు. తద్వారా చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జియో ట్యాగ్ చేసిన మరమగ్గాలపై పని చేసే కార్మికులు, ప్రీలూమ్, ఇతర పనులు డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్న కార్మికులు ఈ పథకానికి అర్హులని మంత్రి పేర్కొన్నారు. జియో ట్యాగ్ చేసిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి ఏడాదికి రెండు విడతలుగా నేత కార్మికునికి రూ. తొమ్మిది వేలు, అనుబంధ కార్మికునికి రూ. మూడు వేలు జమ చేస్తారని తెలిపారు. మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేస్తే...మొత్తం ప్రోత్సాహకం చేనేత, అనుబంధ కార్మికులకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

కెఎల్‌హెచ్ గ్లోబల్ స్కూల్‌లో ఎఐ డిజిటల్ మార్కెటింగ్ ప్రోగ్రాం

హైదరాబాద్ : కృత్రిమ మేధా (ఎఐ)తో డిజిటల్ మార్కెటింగ్‌లో సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు హైదరాబాద్‌లోని కెఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ వెల్లడించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఎఐ శక్తిని అవసరమైన డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులతో నైపుణ్యంగా మిళితం చేయడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడిందని ఆ సంస్థ పేర్కొంది. కొండాపూర్‌లోని తమ సంస్థలో జూన్ 15న ప్రారంభం కానుందని.. 30 ఇంటెన్సివ్ ఆన్‌లైన్ సెషన్‌లనకేర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆ సంస్థ పేర్కొంది.

డిఎంఇకి వినతి పత్రం అందజేస్తున్న టిటిజిడిఎ సభలు

పెరిఫెరియల్ మెడికల్ కాలేజీ అలవెన్స్ ఇవ్వాలి

- డిఎంఇకి టిటిజిడిఎ వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెరిఫెరియల్ మెడికల్ కాలేజీల్లో పని చేస్తున్న వారికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మాదిరిగా ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం (టిటిజిడిఎ) కోరింది. ఈ మేరకు ఆ సంఘం సెక్రెటరీ జనరల్ డాక్టర్ కిరణ్ మాదాల తదితరులు మంగళవారం హైదరాబాద్ డిఎంఇ డాక్టర్ నరేందర్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై 10 రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ప్రతిపాదనలు పంపించినట్టు డిఎంఇ వారికి తెలిపారు. డిఎంఇ డాక్టర్లకు ప్రత్యేకంగా వేతనాలు ఇవ్వాలనీ, పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. 2019 నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లకు కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీం పెండింగ్‌లో ఉందని చెప్పారు. అసోసియేట్ ప్రొఫెసర్లకు 12ఏ అమలు కావడం లేదని చెప్పారు. బదిలీలు చేపట్టాలని కోరారు. 773 పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి అన్ని సమస్యలను విన్న డిఎంఇ సానుకూలంగా స్పందించారు.

20 రోజుల ముందే రైలు టికెట్ల బుకింగ్ పూర్తి

- మేక్‌మైట్రిప్ వెల్లడి

హైదరాబాద్ : హై స్పీడ్ రైళ్లు బయలుదేరే ముందు తేది నాటికి రెండు వారాల మందే పూర్తిగా టికెట్లు బుకింగ్ అయి పోయాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 13 రోజులు ముందుగానే రిజర్వేషన్ టికెట్లు అమ్ముడయ్యాయని మేక్‌మైట్రిప్ తెలిపింది. మే నాటికి 20 రోజులు ముందు బుక్ చేయబడ్డాయని తెలిపింది. ప్రయాణికులు సకాలంలో బుకింగ్స్ చేసుకునేలా, రైలు ప్రయాణికులు మెరుగ్గా ప్లాన్ చేసుకోవడంలో సహాయపడటానికి మేక్‌మైట్రిప్ సీట్ అవైలబిలిటీ ఫోర్ కాస్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆ సంస్థ సహ వ్యవస్థాపకులు, గ్రూప్ సిఇఒ రాజేష్ మాగో పేర్కొన్నారు. ఇది సీట్లు అయిపోకముందే బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు.

ఇండియన్ నేవీ సబ్ లెఫ్టినెంట్‌గా మొహమ్మద్ అబుబాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని ముఫకం జా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంజేసెట్) సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి మొహమ్మద్ అబుబాకర్ ఇండియన్ నేవీ సబ్ లెఫ్టినెంట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సుల్తాన్ ఉల్ లూం ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావేద్ తదితరులు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. అబుబాకర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులో ఉత్తీర్ణులైన కేరళలోని ఇండియన్ నావల్ అకాడమీలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. నేవీలో ఎంపికైన సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ ఆమేర్ జావేద్‌కు, ఫిజికల్ డైరెక్టర్ మొహమ్మద్ యూసుపుద్దీన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో ఆకాష్ విద్యార్థులకు టాప్ స్కోర్స్

హైదరాబాద్ : ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ నుండి హైదరాబాద్‌కి చెందిన 5 మంది విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్డ్ 2025లో టాప్ స్కోరర్స్‌గా నిలిచారని ఆ సంస్థ పేర్కొంది. ఐఐటి కాన్పూర్ ప్రకటించిన ఈ ఫలితాల్లో హైదరాబాద్ నుంచి కొత్త ధనుష్ రెడ్డి 74వ ర్యాంక్‌లో, సమ్మిత పొలాడి (130), హర్ష్ ఎ గుప్తా (210), రఘువన్ ఎపూరి (770), విశ్వ నవదీప్ గుంజె (877) ర్యాంక్‌లను పొందారని తెలిపింది.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అభ్యర్థి : 1) మెస్సర్స్ శ్రీ భాస్కర రైస్ ఇండస్ట్రీస్, సర్వే నెం.382/2ఎ, డోరు నెం.5-45, శ్రీ లక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, విజయవాడ రోడ్, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా-521175, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ కొత్తూరు వెంకన్న, తండ్రి : శ్రీ రామయ్య, హెచ్.ననెం.4-104, శ్రీకొండ గ్రామము, మోతె మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ-508206, 3) శ్రీ హసనబాద రాజేష్, తండ్రి : శ్రీ లక్ష్మీనరసయ్య, డి.నెం.3-296/4, శ్రీనగర్ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206, 4) శ్రీ వేంపాటి వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీ కృష్ణమూర్తి, డి.నెం.1-44, ఐల సింగవరం గ్రామము, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206, 5) శ్రీ కాసం శ్రీనివాసు, తండ్రి : శ్రీ సోమయ్య, డి.నెం.1-12-9/6, నాగుబండి రాంమూర్తి నగర్, గౌతం మోడల్ స్కూల్ ఎదురు, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206, హామీదారులు : 1) శ్రీమతి హసనబాద రామనేశ్వరి, భర్త : శ్రీ హసనబాద రాజేష్, డి.నెం.3-296/4, శ్రీనగర్ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206, 2) శ్రీమతి అంకతి సుశీలమ్మ, భర్త : శ్రీ సైదయ్య, డి.నెం.2-38, కరక్కాయలగూడెం, హుజూర్ నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508204, 3) శ్రీ వేంపాటి రంగారావు, తండ్రి : కృష్ణమూర్తి,డి.నెం.12-12/2/3, శ్రీమన్నారాయణ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ వేలం నోటీసు అమలు - మీరు మా నుండి కలిగిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి - నిరర్థక ఆస్తి (NPA) గా వర్గీకరించబడింది.

సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ చిరునామాదారు మా జగ్గయ్యపేట (పూర్వం ఆంధ్రాబ్యాంక్) బ్రాంచి నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలలో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను 09-03-2020 న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది.31-12-2024 నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.10,91,92,164.72 పై॥ (అక్షరాల పది కోట్ల తొంభైఒక్క లక్షల తొంభై రెండు వేల నూటఅరవై నాలుగు రూపాయలు మరియు పైసలు డెబ్బైరెండు మాత్రము). బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	బ్యాంక్ చేసే ఖర్చులు & ఛార్జీలు	బకాయి మొత్తం
ఒసిసి	రూ.6,53,42,457.72	రూ.4,34,42,106.48	రూ.4,07,600.52	రూ.10,91,92,164.72

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు మెస్సర్స్ శ్రీ భాస్కర రైస్ ఇండస్ట్రీస్ తరఫున మేనేజింగ్ పార్టనర్ శ్రీ హసనబాద రాజేష్ మరియు శ్రీ కొత్తూరు వెంకన్న వారు ది.06-07-2018 ద్వారా దస్తావేజులను సమర్పించి సెక్యూరిటీ వడ్డీని సృష్టించి ఉన్నారు. తనఖావుంచబడిన ఆస్తుల వివరములు దిగువ పేర్కొనబడినవి :

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరములు :ఆస్థి నెం.1: భాగం-1: తెలంగాణ రాష్ట్రం, సూర్యపేట జిల్లా, కోదాడ మండలం, తమ్మరబండపాలెం రెవిన్యూ గ్రామం, ఖమ్మం రోడ్, షిరిడి సాయి నగర్, డోర్ నెం.5-1, సర్వే నెం. 394 మరియు 395 నందలి **శ్రీ హసనాబద రాజేష్, తండ్రి: లక్ష్మీ నరసయ్య, & శ్రీమతి హసనాబద రమణేశ్వరి, భర్త: హసనాబద రాజేష్‌లకు** చెందిన 4840 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి అందులో నిర్మించబడిన గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లు గల ఆర్‌సిసి రూఫ్ వాణిజ్య భవనమునకు సంబందించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** చేగొండి సాంబయ్య & సన్స్ యొక్క ఆస్థి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** అమ్మకందారులు డి.కోటిరెడ్డి మరియు ఇతరులు అమ్మిన భూమి, **ఉత్తరం:** వాగు.

భాగం-2: తెలంగాణ రాష్ట్రం, సూర్యపేట జిల్లా-508206, కోదాడ మండలం, తమ్మరబండపాలెం గ్రామం, ఖమ్మం రోడ్, షిరిడి సాయి నగర్, డోర్ నెం.5-1, సర్వే నెం. 394 మరియు 395 నందలి 2347.40 చ॥గ॥ల విస్తీర్ణం గల **శ్రీ హసనాబద రాజేష్, తండ్రి: లక్ష్మీ నరసయ్య, & శ్రీమతి హసనాబద రమణేశ్వరి, భర్త: హసనాబద రాజేష్‌లకు** చెందిన వాణిజ్య కమ్ నివాస ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దేవరపల్లి కోటిరెడ్డి, **దక్షిణం:** కొత్తమాసు పుల్లయ్య, **పడమర:** కొత్తమాసు పుల్లయ్య, **ఉత్తరం:** వాగు.

భాగం-3: తెలంగాణ రాష్ట్రం, సూర్యపేట జిల్లా-508206, కోదాడ మండలం, తమ్మరబండపాలెం గ్రామం, ఖమ్మం రోడ్, షిరిడి సాయి నగర్, డోర్ నెం.5-1, సర్వే నెం. 396/ఇ నందలి 1236 చ॥గ॥ల విస్తీర్ణం గల **అంకతి సుశీలమ్మ, భర్త: సైదయ్యకు** చెందిన వాణిజ్య కమ్ నివాస ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** చేగొండి వెంకటేశ్వర్లు యొక్క భూమి, **దక్షిణం:** గ్రామపంచాయతి రోడ్డు, **పడమర:** కొత్తమాసు సోమయ్య మరియు ఇతరుల యొక్క ప్లాట్, **ఉత్తరం:** దేగబాబు అమ్మిన ప్లాట్లు.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.10,91,92,164.72 పై॥ (అక్షరాల పది కోట్ల తొంభైఒక్క లక్షల తొంభై రెండు వేల నూటఅరవై నాలుగు రూపాయలు మరియు పైసలు డెబ్బైరెండు మాత్రము)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక : పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి గతంలో జారీ చేసిన డిమాండ్ నోటీసులన్నీ ఉపసంహరించబడ్డాయని దయచేసి గమనించగలరు.

స్థలం : విజయవాడ
తేది : 06-05-2025

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

LAURUS Labs
Chemistry for Better Living
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
CIN: L24239AP2005PLC047518
రిజిష్టర్డు ఆఫీసు: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021 ఆంధ్రప్రదేశ్.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
ఫోన్: +91 40 3980 4333; **ఫ్యాక్స్:** +91 40 3980 4320
ఇమెయిల్: secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

కంపెనీ యొక్క 20వ వార్షిక సర్వసభ్య సమావేశపు ప్రకటన

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల **20వ వార్షిక సాధారణ సమావేశం** ("ఏజిఎం" లేదా "సమావేశం") **గురువారం, జూన్ 26, 2025 మ.03.00 గంటలకు (ఐఎస్టీ)** నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) **వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) సౌకర్యం** ద్వారా కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసిన సర్క్యులర్‌లతో చదవబడిన దాని కింద రూపొందించిన నియమాలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని ఇందుమూలంగా **ప్రకటన** ఇవ్వబడినది.

సమావేశంలో నిర్వహించాల్సిన సాధారణ మరియు ప్రత్యేక కార్యక్రమాన్ని పేర్కొంటూ సమావేశం నోటీసు, మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక నివేదికలు, వాటిపై ఆడిటర్లు మరియు డైరెక్టర్ల నివేదికలు, కార్పొరేట్ గవర్నెన్స్ నివేదిక మొ॥నవి శుక్రవారం మే 30, 2025 వ్యాపార ముగింపు సమయాల నాటికి సభ్యులు /డిపాజిటరీల రిజిస్టర్‌లో పేర్లు ఉన్న సభ్యులందరికీ పంపబడ్డాయి. ఈ నోటీసు మరియు వార్షిక నివేదికను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో వారి ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకున్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా పంపారు. ఇంకా ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని వాటాదారులు, సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లను సంప్రదించి వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోవచ్చు . నోటీసు మరియు వార్షిక నివేదికను రిటర్న్ ఇ-మెయిల్ ద్వారా పంపమని secretarial@lauruslabs.com కు కూడా ఇ-మెయిల్ పంపించవచ్చు.

నోటీసు మరియు వార్షిక నివేదికను మా వెబ్‌సైట్: www.lauruslabs.com నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏజిఎంలో లావాదేవీలు జరపాల్సిన కార్యక్రమ అంశాలకు సంబంధించిన ఏదైనా డాక్యుమెంట్ తనిఖీ కోసం, వాటాదారులు secretarial@lauruslabs.com కు ఇ-మెయిల్ రాయవచ్చు మరియు కంపెనీ తగిన విధంగా స్పందిస్తుంది.
పైన పేర్కొన్న సర్క్యులర్‌ల ప్రకారం, సమావేశం సమయంలో వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి), రిమోట్ ఇ-ఓటింగ్ అలాగే ఇ-ఓటింగ్ కోసం సౌకర్యాలను అందించడానికి కంపెనీ అధీకృత ఏజెన్సీగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) సేవలను ఉపయోగించుకుంది.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44తో చదవబడిన నిబంధనలకు అనుగుణంగా, జూన్ 26, 2025న జరగనున్న 20వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న కార్యక్రమ అంశాలపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా తమఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యాన్ని కంపెనీ తన సభ్యులకు అందించుచున్నది. సభ్యులు సమావేశం జరిగే ప్రదేశం కాకుండా వేరే ప్రదేశం నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి (రిమోట్ ఇ-ఓటింగ్) తో తమ ఓటు వేయవచ్చు.

రిమోట్ ఇ-ఓటింగ్ జూన్ 23, 2025న ఉ.09.00 గంటలకు ప్రారంభమై జూన్ 25, 2025 సా.05.00 గంటలకు ముగుస్తుంది. పైన పేర్కొన్న తేదీ మరియు సమయానికి తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు జూన్ 25, 2025 సా.05.00 గంటల తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. కటాఫ్ తేదీ అనగా గురువారం, జూన్ 19, 2025 నాటికి సభ్యుల / బెనిఫిషియల్ ఒనర్స్ రిజిస్టర్‌లో పేరు ఉన్న వ్యక్తి మాత్రమే సమావేశం సమయంలో ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందేందుకు అర్హులు.
సమావేశం నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగిఉన్న కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయిన ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందడానికి వారి సంబంధిత డిపాజిటరీలను సంప్రదించవచ్చు. ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందడానికి వివరణాత్మక విధానం కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమావేశ నోటీసులో కూడా అందించబడింది.
రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు సమావేశానికి హాజరు కావచ్చుకానీ మళ్ళీ ఓటు వేసే అర్హత ఉండదు.
సమావేశంలో ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంచబడుతుంది మరియు రిమోట్‌ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సమావేశానికి హాజరయ్యే సభ్యులు సమావేశంలో తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు.

డిపాజిటరీ అనగా ఎన్ఎస్‌డిఎల్ మరియు సిడిఎస్ఎల్ ద్వారా లాగిన్ అవ్వడానికి సంబంధించిన ఏవైనా సాంకేతిక సమస్యల కోసం డీమ్యాట్ మోడ్‌లో సెక్యూరిటీలను కలిగిఉన్న వాటాదారుల కోసం హెల్ప్‌డెస్క్:

లాగిన్ వివరాలు	హెల్ప్‌డెస్క్ వివరాలు
ఎన్ఎస్‌డిఎల్‌తో డీమ్యాట్ వాటాలను కలిగిఉన్న వాటాదారులు	ఇ-మెయిల్: evoting@nsdl.com లేదా 022 - 4886 7000 పై సంప్రదించండి
సిడిఎస్ఎల్‌తో డీమ్యాట్ వాటాలను కలిగిఉన్న వాటాదారులు	ఇ-మెయిల్: helpdesk.evoting@cdslindia.com లేదా 1800-21-09911 పై సంప్రదించండి

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 03-06-2025

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/-
జి.వెంకటేశ్వర్ రెడ్డి
కంపెనీ సెక్రటరీ

బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
సరూర్‌నగర్ పిఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్‌ను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు.
దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్రాక్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది. కేసు నమోదైన అనతి కాలంలోనే నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన విచారణాధికారి, న్యాయవాదులు, కోర్టుకు.. బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

10 నుంచి 'అమ్మమాట అంగన్వాడీ బాట' వారోత్సవాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
అంగన్వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా ఈ నెల పదో తేదీ నుంచి 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా అధికారులు పనులు మొదలు పెట్టాలని ఆదేశించింది. మంగళవారం ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూడేండ్లు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా ప్రజల భాగస్వామ్యంతో వారంపాటు వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నది. పదో తేదీన అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలతో పేరెంట్స్ సెల్ఫీ కార్యక్రం చేపట్టనున్నది. అనంతరం గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహిస్తారు. 11న మూడేళ్లు పైబడిన చిన్నారులను గుర్తించి వారి నివాసాలను సందర్శించి అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. కేంద్రాల్లో పిల్లలను చేర్చేలా ప్రోత్సహించాలి అంగన్వాడి కేంద్రాల్లో ఐదేండ్లు దాటిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలి. 12, 13, 16 తేదీల్లో పోషన్ కిచెన్ గార్డెన్లో అభివృద్ధిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న పోషకాహార వివరాలను హైలెట్ చేయాలి. అంగన్వాడి కేంద్రాల్లో స్టడీ మెటీరియల్‌ను అందుబాటులోకి తేవాలి. చైల్డ్ ఫ్రెండ్లీ వాతావరణం అంగన్వాడీల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. 17న అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టాలి. అంతిమంగా ప్రయివేటు స్కూళ్లకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సర్కారు ముందుకెళ్తున్నది.

ఐసిఎఐ హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్‌గా ఖాజా జలాల్ ఉద్దీన్

ప్రజాశక్తి - హైదరాబాద్

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్‌గా సిఎంఎ ఖాజా జలాల్ ఉద్దీన్ ఎన్నికయ్యారు. గతంలో ఫెలో మెంబర్‌గా ఉన్న ఆయనకు రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ప్రస్తుతం ఆయన ప్రాక్టీసింగ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. 2025 - 26 సంవత్సరానికి గాను వైస్ ఛైర్మన్‌గా ఎన్ గణేష్, కార్యదర్శిగా కీర్తి గుప్తా, కోశాధికారిగా మునునూరి బాలకృష్ణ ఎన్నికయ్యారు. ఇతర మేనేజింగ్ కమిటీ సభ్యులుగా లావణ్య కందూరి, హిమ విద్య సనగవరపు, డి వెంకట రాంబాబు, ఎల్ఎన్ శృతి కనిగల్పుల, ఇవి ఉషారాణి ఉన్నారు.

ఉపాధి కార్మికుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

- పోడు సాగుదారులకు హక్కు పట్టాలివ్వాలి : బి వెంకట్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న బి వెంకట్

ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ డిమాండ్ చేశారు. పనిదినాలను 200 రోజులకు పెంచి రూ.600 కూలి చెల్లించాలనీ, పట్టణ ప్రాంతాలకూ ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలని కోరారు. పోడు సాగుదారులపై నిర్బంధం ఆపి వారికి హక్కు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ...కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చా ఉపాధి చట్టానికి నిధుల్లో పెద్ద ఎత్తున కోతపెట్టిందని విమర్శించారు. తెలంగాణకు 15 కోట్ల పనిదినాలు అవసరముంటే 6.5 కోట్లకు తగ్గించిందని వాపోయారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణాల్లో విలీనం చేసి ఉపాధి పనిని ఎత్తేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులను చేయిస్తోందని, ప్రత్యేక నిధులు కేటాయించిందని తెలిపారు. దేశవ్యాప్తంగానూ ఆ రాష్ట్రం మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో రెండుసార్లు కార్మికుల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలనే నిబంధన దారుణమన్నారు. నెట్‌లేని ప్రాంతాల్లో అప్‌లోడ్ కావట్లేదనీ, దాంతో కార్మికులు పనిచేసినా వేతనాలు దక్కట్లేదని వాపోయారు. ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ల లింకు పేరుతో దేశంలో 8.6 కోట్ల మంది ఉపాధి కార్మికుల కార్డులను మోడీ సర్కారు తొలగించడం దారుణమని విమర్శించారు. కొత్తజాబ్‌కార్డులు జారీ కాకుండా వెబ్‌సైట్‌ను దేశవ్యాప్తంగా లాక్‌చేయడం అన్యాయమన్నారు. వెబ్‌సైట్‌ను అందరికీ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పంచాయతీల్లోనే జాబ్‌కార్డులిచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు. ఉపాధి కార్మికులు చనిపోతే బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుంటే కేంద్ర మంత్రులు, తెలంగాణకు చెందిన బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తాము అధికారంలోకి రాగానే కార్మికులకు 150 పనిదినాల కల్పన, రోజుకు రూ.400 కూలి చెల్లింపు హామీని నెరవేర్చాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500 హామీలను కూడా అమలు చేయాలని కోరారు.
వృద్ధులకు రూ. నాలుగు వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఆఫీస్‌బేరర్లు మచ్చా వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, బి ప్రసాద్, ఎ వీరయ్య, కందుకూరి జగన్, ఎం నర్సింహులు, ఎం వెంకటయ్య, బి సాంబశివ, బి సమ్మయ్య, లంక రాఘవులు, పెద్ది వెంకట్రాములు, ఎం ఆంజనేయులు, బి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అత్యాధునిక యంత్రాల వినియోగం

- పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను పరిశీలిస్తున్న డిఎస్ చౌహాన్

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తొలిసారి అత్యాధునిక యంత్రాలను ఉపయోగించి నాణ్యమైన ధాన్యం సేకరించినట్టు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ తెలిపారు. వనపర్తి జిల్లాలో పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి చౌహాన్ పానగల్ మండలంలోని వెంగళాయపల్లి, తెల్లరాళ్ళపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అక్కడి ఏర్పాట్లపై ప్రిన్సిపల్ సెక్రటరీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం ఒకసారి కొనుగోలు కేంద్రానికి చేరుకున్నాక పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. తెలంగాణ చరిత్రలో తొలిసారి నాణ్యమైన వడ్లు సేకరించేందుకు వ్యాక్యూం పాడి క్లీనర్లు కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినట్టు చెప్పారు. యంత్రాల ద్వారా ధాన్యంలో చెత్త, తాలు, మట్టిని వేరు చేయొచ్చన్నారు. తేమ శాతం సైతం తగ్గిస్తుందన్నారు. రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉండి మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తుందని చెప్పారు. నాణ్యమైన వడ్లు మిల్లులకు తరలించాక ఒక్క గ్రాము తరుగు తీసినా తనకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, సివిల్ సప్లై డీఎం జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

ఏడాదిన్నరలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

- ఎమర్జింగ్ టెక్నాలజీస్ గ్లోబల్ హబ్ గా తెలంగాణ
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో: ఏడాదిన్నర కాలంలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం నానక్‌రామ్‌గూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో యూఎస్‌కు చెందిన "ఎవర్జెంట్ టెక్నాలజీస్" గ్లోబల్ వాల్యూ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతునామని చెప్పారు. ఏటా రాష్ట్రంలో 2 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టా తీసుకుంటున్నారనీ, కానీ వీరిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.. ఆవిష్కరణలకు హబ్ గా తెలంగాణను మార్చేందుకు కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు.

పురాతన కట్టడాలను కాపాడుకోవాలి

- 35 మందితో స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్‌లు సిద్ధం
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్
- హార్స్ గ్రౌండ్ ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
హైదరాబాద్ నగరంలో ఉన్న పురాతనమైన (చారిత్రక ప్రాముఖ్యత కలిగిన) కట్టడాలను భావితరాల కోసం కాపాడుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డిజి సివి ఆనంద్ అన్నారు. గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌ను సిపి మంగళవారం సందర్శించారు. అక్కడ ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం నిర్మించనున్నందున పోలీస్ హార్స్ గ్రౌండ్ కోసం చక్నావాడి దగ్గరలో షెడ్డు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హార్స్ గ్రౌండ్ ప్రాంతాన్ని సీపీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ పోలీస్‌కు సంబంధించిన పురాణి హవేలీలోని పాత కమిషనర్ కార్యాలయానికి మరమ్మతు పనులు జరుగుతున్నాయని, త్వరలో ప్రారంభించాక ప్రతి శుక్రవారం అక్కడి నుండే విధులు నిర్వహిస్తానని చెప్పారు. ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నందున పోలీస్ శాఖకు చెందిన బ్లాక్స్‌ను తరలిస్తున్నామని తెలిపారు. చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న హార్స్ గ్రౌండ్‌ను తాత్కాలికంగా తరలించినట్టు తెలిపారు. తమ శాఖకు చెందిన అన్ని విభాగాలనూ తరలించి వైద్య శాఖకు అప్పగించామన్నారు. పోలీస్ శాఖకు ఇక్కడే 11 ఎకరాలు కేటాయించారని తెలిపారు. 11 ఎకరాల్లో తమ 7 జోన్లకు చెందిన పలు కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని చెప్పారు. టీటీఐ పక్కన మరో 2 ఎకరాలు కేటాయించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.55 కోట్లు కేటాయించారన్నారు. పోలీస్ కార్పొరేషన్ ద్వారా నిర్మాణాలు జరుగుతాయన్నారు. తాత్కాలికంగా హార్స్ టేబుల్, డాగ్ కెనల్‌ను నిర్మించినట్టు వెల్లడించారు. పోలీసు శాఖకు చెందిన భవనాల పనులను ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం మహిళా పోలీసులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై ట్రైనింగ్‌ను పరిశీలించారు. స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీంలు మహిళలను ప్రొటెక్ట్ చేసినప్పుడు.. వారిని సురక్షితంగా తరలించడానికి ఈ టీమ్‌లు పనిచేస్తాయన్నారు. 35 మందితో మొదటి స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్ సిద్ధం చేశామని సీపీ వివరించారు.

ఈ భవనంలోనే ఎన్నో కార్యక్రమాలు
సికింద్రాబాద్‌లోని రామ్‌గోపాల్‌పేట పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా సిపి సందర్శించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) ఈ భవనానికి మరమ్మతులు చేసి హైదరాబాద్ సిటీ పోలీసులకు తిరిగి అప్పగించిందని తెలిపారు. ఈ జేమ్స్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ భవనం 1900లో నిర్మించారని, ఇది 2016 వరకు(116 సంవత్సరాల) సుదీర్ఘ కాలంగా రామ్‌గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌గా సేవలందించిందని అన్నారు. తొమ్మిదేండ్ల కిందట ఈ పోలీస్ స్టేషన్‌ను మినిస్టర్ రోడ్‌లోని అద్దె భవనంలోకి మార్చామన్నారు. గతంలో తాను సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేసినప్పుడు ఈ భవనంలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, భవనానికి చాలా ప్రత్యేకత ఉందని వివరించారు. కొద్ది రోజుల్లో రామ్‌గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన వస్తువులను తిరిగి ఈ భవనంలోకి తరలించి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, వాటి పార్కింగ్ సదుపాయం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్ రష్మి పెరుమాల్, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డేతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్‌లో భూమి పోతుందనే ఆవేదనతో.. గుండెపోటుతో వికలాంగుడు మృతి

- అనాథలుగా మారిన కూమార్తెలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
తనకున్న ఎకరం పొలం త్రిబుల్ ఆర్‌లో పోతున్నదనే ఆవేదనతో ఓ వికలాంగుడు గుండెపోటుకు గురై మృతి చెందిన విషాదకర ఘటన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నర్సన్నపేట గ్రామంలో మంగళవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సన్నపేట గ్రామానికి చెందిన వికలాంగుడు యెంబరి బిక్షపతి (42) గ్రామ పరిధిలో తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే నాలుగు రోజుల కిందట త్రిబుల్ ఆర్‌కు సంబంధించి అధికారులు భూసేకరణ నోటీసును బిక్షపతికి అందించారు. దాంతో ఉన్న ఎకరా పొలం పోతోందని మనోవేనదకు గురయ్యారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరం భూమి రూ. కోటి పలుకుతుంటే.. ప్రభుత్వం పరిహారంగా కేవలం రూ. ఎనిమిది లక్షలు మాత్రమే ఇస్తామని నోటీసులో ఇచ్చింది. దాంతో రెండ్రోజులుగా తీవ్ర మనోవేదనతో బాధపడుతూ సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందారు. మృతుని భార్య అనసూయ మూడేళ్ల కిందట ఆత్మహత్య చేసుకోవడంతో.. ఇద్దరు పిల్లల్ని బిక్షపతి పోషిస్తున్నారు. ప్రస్తుతం బిక్షపతి మృతితో కూతుర్లు ఇద్దరూ నిత్య (10), రితిక (8) అనాథలయ్యారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తుల ఆందోళన
గుండెపోటుతో బిక్షపతి మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు, రైతులు.. అనాథలైన పిల్లలతో, కుటుంబ సభ్యులతో కలసి గణేష్‌పల్లి చౌరస్తాలో ధర్నాకు దిగారు. ఇది ప్రభుత్వ హత్యేనని అరోపించారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మృతుని పిల్లల చదువులకయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తెసుకెళ్తామని హామీనిచ్చారు. దాంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.

ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు మృతి

- నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వద్ద ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మృతి చెందిన యువకులు (ఫైల్ ఫోటో)

ఈతకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతిచెందిన విషాదకర ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. బాన్సువాడ రూరల్ సిఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలానికి చెందిన పదిమంది యువకులు సోమార్‌పేట్ సమీపంలో క్రికెట్ ఆడేందుకు సోమవారం వెళ్లారు. క్రికెట్ ఆడిన తర్వాత సేదతీరేందుకు మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామ శివారులో పిప్పిర్యాగడి తండా నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో ఈత కొట్టేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లోతుకు వెళ్లిన ముగ్గురు యువకులు.. నీట మునిగి గల్లంతయ్యారు. యువకులు ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నిజాంసాగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. కాగా మంగళవారం మధ్యాహ్నం ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులను ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన మధుకర్ గౌడ్ (18), తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన నవీన్ (25), సోమర్‌పేట్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ (17)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిఖార్సైన రికార్డులు తయారు చేస్తాం

- భూ సమస్యలకు ఇక శాశ్వత పరిష్కారం
- నాట్లకు ముందే రైతు భరోసా జమ : డిప్యూటీ సిఎం
- భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో: భూ సమస్యలన్నీ ధరణి చట్టంతోనే వచ్చాయని, తాము తీసుకొస్తున్న భూభారతి చట్టం ద్వారా నిఖార్సైన రికార్డులు తయారు చేసి రైతుల భూములకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్టును మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో భట్టి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టి తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకొచ్చారని, పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారని ఆరోపించారు. అయితే ఎన్నికలకు ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని తాము బంగాళాఖాతంలో వేసి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు. భూ సంస్కరణల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందన్నారు. దాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బీలో పెట్టిందని, ఎటువంటి విచారణ చేయలేదన్నారు. తిరిగి ఆయా అసైన్డ్ భూములన్నింటినీ విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారిని భూమిలో కూర్చోబెడతామన్నారు. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూ భారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఆబాది భూమిని సర్వే చేసే అవకాశం కొత్త చట్టం కల్పిస్తుందన్నారు. ప్రతేడాది రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఎవరు భూములు అమ్మారు.. ఎవరు కొన్నారు.. వంటి అంశాలపై భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించే అవకాశాన్ని భూ భారతి చట్టం కల్పిస్తుందన్నారు.

జిఓ 8 సవరించి అంగన్వాడీ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలి

- పి జయలక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న జయలక్ష్మి

జివో-8ని సవరించి 2024 జులై 1 తర్వాత రిటైర్మెంట్ అయిన 10వేలమంది అంగన్వాడీలకూ వర్తింపజేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రూ.లక్ష నుంచి రూ.2లక్షలకు, హెల్పర్స్‌కు రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతూ, 60 ఏళ్లు దాటిన వారికి వాలంటరీ రిటైర్మెంట్ నిర్ణయం చేస్తూ, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ జూన్ 30న జీఓ 8ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా, మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్కను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. మంత్రి సీతక్క స్పందించి మాట్లాడుతూ.. అంగన్వాడీలు కోరిన విధంగా జులై 1 నుంచి రిటైర్మెంట్ అయిన అందరికీ వర్తించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీలకు కారుణ్య నియామకాలు చేపడతామని, మినీ టీచర్స్ పెండింగ్ ఏరియర్స్ కూడా చెల్లిస్తామని తెలిపారు. గతేడాది 24 రోజుల సమ్మె వేతనాలు కూడా చెల్లిస్తామన్నారు.
అనంతరం జయలక్ష్మి మాట్లాడుతూ.. 10వేల మంది రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, జీఓను సవరించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 24 రోజులు రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశామని, అన్ని జిల్లాల్లో రిలే నిరాహార దీక్షలు, కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతి పత్రాలు అందజేశామని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించినట్టు చెప్పారు. జులై 19న ఐసీడీఎస్ డైరెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశామన్నారు. ఆ సమయంలో మంత్రి సీతక్క యూనియన్‌తో చర్చలు జరిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని, పెన్షన్ ఇస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. అసెంబ్లీ శీతాకాలం సమావేశాల సందర్భంగా డిసెంబర్ 12న ఛలో హైదరాబాద్, 2025 మార్చి 17,18 తేదీల్లో రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల ఎదుట 48 గంటల ధర్నా, వంటా వార్పు నిర్వహించామన్నారు. సీఐటీయూ నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కానీ, ఈ జీవోలో 2024 జులై 1 నుంచి రిటైర్మెంట్ అయిన పదివేల మంది అంగన్వాడీ ఉద్యోగుల గురించి లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.

మిస్ వరల్డ్ పోటీలపై తప్పుడు ప్రచారం

- సర్కార్ ఖర్చుచేసింది రూ.30 కోట్లే
- మిల్లా మ్యాగి ఆరోపణల్లో వాస్తవం లేదు : మంత్రి జూపల్లి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మిస్‌వరల్డ్ పోటీలపై బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.31 కోట్లు ఖర్చు చేసిందనీ, అందులో రూ.21 కోట్లు స్పాన్సర్ల ద్వారానే వచ్చాయని చెప్పారు. మరో రూ.12 కోట్లకు సంబంధించి వివిధ కంపెనీలతో ఒప్పందాలున్నాయని గుర్తు చేశారు. వారు హామీ ఇచ్చిన మొత్తాన్ని చెల్లిస్తే సర్కార్‌పై నయాపైసా భారం పడబోదనీ, ఒక వేళ ఆ మొత్తం రాకుంటే రూ.10 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉందని చెప్పారు. రూ.200 కోట్లు ఖర్చు చేశారన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను కొట్టి పారేశారు. మిస్ వరల్డ్ పోటీ దారులకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధమని పేర్కొన్నారు. పోటీదారులకు బంగారం, ఇతర బహుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.

ఉన్నోని, లేనోని పిల్లలు ఒకే చోట చదవాలి

- ప్రభుత్వ బడులను కాపాడండి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జీపు జాతాలో మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సారెడ్డి

చదువులో అంతరాలు పోవాలంటే ఉన్నోని పిల్లలు.. లేనోని పిల్లలు.. అందరూ ఒకేచోట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని, అప్పుడే బడులకు భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సారెడ్డి అన్నారు. మంగళవారం రెండో విడత జీపుజాతాను సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలని తాను ఇప్పటికే లేఖ రాసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అట్టడుగు వర్గాల పిల్లలు తప్ప ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకుల పిల్లలను చేర్చడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా.. ప్రభుత్వ పాఠశాలలు బలపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీగా ఉండి అనేకసార్లు చట్టసభల్లో చర్చించినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. తల్లిదండ్రులు లక్షల ఫీజులు చెల్లించి ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు తప్ప ప్రభుత్వ పాఠశాలపై దృష్టి పెట్టడం లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. 2025 ఫిబ్రవరిలో విద్యా కమిషన్‌తో పాటు ముఖ్యమంత్రికి 21 పేజీల రిపోర్టు అందించినట్టు చెప్పారు. ఈ రిపోర్టులో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం సంతృప్తికరంగా లేదని చెప్పినట్టు తెలిపారు. బడి ఈడు పిల్లలు సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలను ఆర్గనైజింగ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాల్లో ప్రభుత్వం కొత్తబడులు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పది శాతం విద్యాశాఖకు కేటాయించాలని కోరారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య సంక్షోభంలో ఉందని.. సమూలమైన మార్పులతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయన్నారు. లేకుంటే నాలుగైదు సంవత్సరాల్లో మెజార్టీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరిక లేక మూతపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు లక్ష్మారెడ్డి, షేక్ వలిహమ్మద్, చంద్రారెడ్డి, సిఐటియు నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.